అసంపూర్తిగా గ్రంథాలయం

- రూ.60లక్షల నిధులు వినియోగం
- ఆగిన గోడ నిర్మాణం
- పట్టించుకోని అధికారులు

కోరుట్లటౌన్: రెండో గ్రేడ్ మున్సిపాలిటీ పట్టణంలో ప్రభుత్వ శాఖా గ్రంథాలయం పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైంది. కొత్తగా గ్రంథాలయం నిర్మాణ పనులు సంబంధిత కాంట్రాక్టర్ రూ.60లక్షలు నిధులు ఖర్చు చేసి గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ పనులు చేపట్టారు. టాయిలెట్ల వసతి, తాగునీటి వసతి, గోడతోపాటు విద్యార్థులు చదువుకునేందుకు అవసరమైన ఫర్నీచర్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నాడు గొప్ప గ్రంథాలయం

పట్టణంలోని జవహర్‌రోడ్ వెంట పోలీసు స్టేషన్ దగ్గర ప్రధాన రోడ్డు వెంట ప్రభుత్వ శాఖా గ్రంథాలయం ఉంది. చుట్టుపక్కల ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ హైస్కూళ్లు, ప్రయివేటు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులతోపాటు పాఠకులు అధికంగా ఉన్నారు. నిత్యం గ్రంథాలయానికి వచ్చి వెళ్లే వారి సంఖ్య ఎక్కువగా ఉండేది. ఇక్కడ ఎంతో ప్రశాంతంగా నిరంతరం చదువుకునేందుకు అనుకూల వాతావరణముంది. చాలామంది ఇక్కడే చదువుకొని ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. పెద్దలు, పిల్లలు ఉదయం, సాయంత్రం చదువుకునేందుకు ఎంతో ఉపయోగపడింది.

నేడు దయనీయం

ఈ గ్రంథాలయం నేడు దయనీయ స్థితిలో ఉంది.


కోరుట్ల ప్రభుత్వ శాఖా గ్రంథాలయం

కొత్త ప్రభుత్వ శాఖ గ్రంథాలయంలో సమస్యలు తిష్ట వేశాయి. నూతన బిల్డింగ్ నిర్మాణం చేపట్టినా.. పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం ఫలితంగా పాఠకులు, విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని వేళలు నిర్ణయించి గ్రంథాలయం తెరచి ఉంచుతున్నారు. లైబ్రేరియన్ పూర్తిస్థాయిలో అందుబాటులో లేడు. పార్ట్‌టైం స్వీపర్ మాత్రమే పూర్తిస్థాయిలో పని చేస్తున్నాడు. నెలలో కొన్ని రోజులు మాత్రమే ఇన్‌చార్జి లైబ్రేరియన్ విధులకు హాజరవుతున్నారు. తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల వసతులు అందుబాటులోకి రాలేదు. గ్రౌండు ఫ్లోరు మాత్రమే తెరచి ఉంచుతున్నారని, రోజువారీ పేపర్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని పాఠకులు చెబుతున్నారు. ఫస్ట్ ఫ్లోర్ ఎల్లప్పుడు తాళం వేసి ఉంటోందన్నారు.

లైబ్రేరియన్ ఉండేలా చూడాలి

గ్రంథాలయంలో ప్రతిరోజు లైబ్రేరియన్ అందుబాటులో ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. ఉద్యోగ పోటీ పరీక్షల పుస్తకాలు ఏర్పాటు చేయాలి. పాఠకుల సంఖ్య పెరిగేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలి.

– ఎ.నారాయణ, పాఠకుడు, కోరుట్ల

చర్యలు తీసుకుంటాం

గ్రంథాలయంలో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా. సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించి సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం.

– జి.రవీందర్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్, కోరుట్ల

క్లుప్తంగా

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు


మల్యాల పోలీస్ స్టేషన్‌లో నాయకులు

మల్యాల: కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ పాదయాత్ర నేపథ్యంలో మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులను ఆదివారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యానికి రక్షణ లేకుండా పోయిందని అన్నారు. మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, రౌతు రవి, రాంపూర్ మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, రామన్నపేట మాజీ వైస్ ఎంపీపీ గడ్డం మల్లారెడ్డి, బుచ్చన్న, సంగ సత్యనారాయణ, ఆకుల నగేశ్ తదితరులను అరెస్టు చేశారు.

జనహిత పాదయాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు


తరలుతున్న మల్యాల మండల నాయకులు, కార్యకర్తలు

మల్యాల: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గంగాధర మండలంలోని నిర్వహించిన జనహిత యాత్రకు మల్యాల మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఒగ్గుడోలు కళాకారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలు పట్టుకొని నినాదాలు చేస్తూ వాహనాల్లో వెళ్లారు.

బీసీ యుద్ధభేరిని విజయవంతం చేయాలి

మెట్‌పల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న బీసీ యుద్ధభేరిని విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జెట్టి నరేంద్ర ఆదివారం కోరారు. ఎన్నికల్లో పార్టీపరంగా కాకుండా చట్టపరంగా బీసీలకు రిజర్వేషన్లు కల్పించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



వెల్గటూర్: రక్తదానం చేయడమంటే ప్రాణదానం చేయడంతో సమానమని బీజేపీ మండల అధ్యక్షుడు గోపతి జనార్దన్ అన్నారు. ఆదివారం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా కోటిలింగాల కోటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డిని సన్మానించారు. రక్తదాన శిబిరం నిర్వహించారు. కన్నం అంజయ్య, మర్రిపెల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

కోరుట్లలో..

కోరుట్ల: పట్టణంలోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం వద్ద బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ధర్మపురి అర్వింద్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రధాన కారద్యర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్ తెలిపారు. మాజీ సర్పంచ్ తుక్కారాంగౌడ్, పలువురు రక్తదానం చేశారు. జిల్లా అధ్యక్షుడు యాదగిరిబాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు, రుద్ర శ్రీనివాస్, ఏలేటి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సదస్సు విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న లక్ష్మణ్

కోరుట్లటౌన్: పట్టణంలో సెప్టెంబర్ 1న ఆసరా పెన్షన్‌దారులకు చేయూతనిచ్చే సన్నాహక సదస్సు విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్‌పల్లి లక్ష్మణ్‌మాదిగ కోరారు. ఆదివారం స్థానిక బీసీకాలనీలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులతో సమావేశం నిర్వహించారు. సదస్సుకు మంద కృష్ణమాదిగ వస్తారని తెలిపారు.


పెగడపల్లిలో నివాళి అర్పిస్తున్న నాయకులు

సురవరం మృతి పార్టీకి తీరని లోటు

పెగడపల్లి: సురవరం సుధాకర్‌రెడ్డి మృతి సీపీఐకి తీరని లోటని జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని నాయకులు అంబేడ్కర్ చౌరస్తా వద్ద సుధాకర్‌రెడ్డి మృతికి సంతాపం తెలిపి నివాళి అర్పించారు. మండల కార్యదర్శి శనగరపు ప్రవీణ్, సహాయ కార్యదర్శి సురేశ్, నాయకులు అంజయ్య, శేఖర్, అరుణ్‌కుమార్, చంద్రశేఖర్, రమేశ్, అంజయ్య, రవి, రాయమల్లు, కనకయ్య, లక్ష్మణ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కోరుట్లటౌన్: సురవరం సుధాకర్‌రెడ్డి మృతి భారత కమ్యూనిస్టు పార్టీ, వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం అన్నారు.


మల్యాల: నివాళి అర్పిస్తున్న బీడీ కార్మికులు

ఆదివారం స్థానిక సి.ప్రభాకర్ భవన్‌లో సురవరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తుల రాజేందర్, సి.ప్రభాకర్, రాస భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్యాల: సురవరం సుధాకర్‌రెడ్డి మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని, పేద ప్రజల పక్షాన పోరాటం చేసే ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తామని జిల్లా బీడీ కార్మిక సంఘం అధ్యక్షురాలు కొక్కుల శాంత అన్నారు. మండల కేంద్రంలో కొక్కుల శాంత ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఏఐటీయూసీ నాయకులు ఎండీ ముఖ్రం, ఎండీ రజాక్, మండల కార్యదర్శి రమ, బీడీ కార్మికులు కన్నం లలిత, బల జయశ్రీ, వడ్లకొండ భూలక్ష్మి, రాధ, లక్ష్మి పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ


బతికపల్లిలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న శోభారాణి

పెగడపల్లి: వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బతికపల్లి మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి ప్రజలను కోరారు. ఆదివారం బతికపల్లిలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. మాజీ ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధానికి ప్రతిజ్ఞ

జగిత్యాలరూరల్: ప్లాస్టిక్ వాడకంతో ఎన్నో అనర్థాలతోపాటు పర్యావరణ పరిరక్షణ దెబ్బతింటుందని, చాలా ప్రమాదకరమైందని గుల్లపేట గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్‌రెడ్డి గ్రామస్తులతో కలిసి ఆదివారం ప్లాస్టిక్ నిషేధానికి ప్రతిజ్ఞ చేశారు. గ్రామాల్లో ఎలాంటి శుభకార్యాలు జరిగినా ప్లాస్టిక్ వాడొద్దని, ప్లాస్టిక్‌రహిత జీవన శైలిని అనుసరిస్తామని ప్రతిన బూనారు. జగిత్యాల ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేయాలని వైద్యులకు వినతిపత్రం సమర్పించారు. 1,000 స్టీల్ ప్లేట్లు, 500 గ్లాసులు, 200 టీ గ్లాసులను టెంట్ హౌస్ వారికి అప్పగించారు. వైద్యుడు డాక్టర్ గురువారెడ్డి, మర్రి మహేశ్‌రెడ్డి, ఎన్నాకుల రాము, మాజీ సర్పంచ్ తిరుపతి, నాయకులు దమ్మ గంగారెడ్డి, కొంగరి సంతోష్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేసిన గ్రామస్తులు

ప్రశాంతంగా జరుపుకోవాలి


మాట్లాడుతున్న సీఐ రవి

పెగడపల్లి: వినాయక చవితి నవరాత్రోత్సవాలు, నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మల్యాల సీఐ నీలం రవి కోరారు. వినాయక నవరాత్రుల సందర్భంగా పెగడపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో వినాయక మండపాల నిర్వాహకులు, యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ రాములుగౌడ్, వైస్ చైర్మన్ సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొడిమ్యాల: మండల కేంద్రంలో ఆదివారం వినాయక ఉత్సవాలకు సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మల్యాల సీఐ నీలం రవి మాట్లాడుతూ.. విద్యుత్ తీగలను చూస్తూ జాగ్రత్తగా మసులుకోవాలని, మండపాలు వేసే స్థలాలు స్థానికులు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ఉండాలన్నారు. విద్యుత్ శాఖ ఏఈ రఘునాథ్ మాట్లాడుతూ.. మండపాలు విద్యుత్ తీగల కింద వేసుకోవద్దని సూచించారు. ఎస్సై సందీప్ మాట్లాడుతూ.. సమస్య ఉంటే స్టేషన్‌లో తెలపాలన్నారు.

యూరియా అందక ఇబ్బందులు

ధర్మపురి: కేంద్ర ప్రభుత్వం యూరియాను పంపిణీ చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో పంపిణీ చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దామెర సుధాకర్ అన్నారు. ధర్మపురిలో ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 8.2లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముండగా.. గత సంవత్సరం 2లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందన్నారు. కేంద్రం 5.3లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉన్నా.. కృత్రిమ కొరత సృష్టిస్తూ కేంద్రం నుంచి పంపిణీ కావడం లేదని మంత్రులు ఆరోపించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నాయకులు గాజు భాస్కర్, బండారు లక్ష్మణ్, వైకుంఠం, పల్లెర్ల సురేందర్, చంద్రశేఖర్, ఆకుల శ్రీనివాస్ తదితరులున్నారు.


మాట్లాడుతున్న సుధాకర్

అందరికీ సామాజిక న్యాయం

జగిత్యాలటౌన్: ప్రపంచంలోని పలు దేశాల్లో అమలవుతున్న రాజ్యాంగాలను అధ్యయనం చేసిన అంబేడ్కర్ భారతదేశ కాలమాన పరిస్థితులకనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొందించి అందరికీ సామాజిక న్యాయం చేశారని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్(ఎన్‌జీవో) అధ్యక్షుడు ఐలేని శ్రీనివాస్‌రావు అన్నారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ (డిక్కీ) ఆధ్వర్యంలో జగిత్యాల తహసీల్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి ఆదివారం పూలమాల వేసి నివాళి అర్పించారు. అంబేడ్కర్ స్మరణ కార్యక్రమ నిర్వాహకులు నల్ల శ్యాం, ద్యావర సంజీవ రాజు, పాత రాణి, సాంబారి కళావతి, గాజుల నాగరాజు, అంబేడ్కర్ వాదులు పాల్గొన్నారు.


అంబేడ్కర్‌కు నివాళి అర్పిస్తున్న శ్రీనివాస్‌రావు తదితరులు

హక్కుల సాధనకు బీసీలు ఏకమవ్వాలి

మల్యాల: బీసీలు హక్కుల సాధనకు ఏకమవ్వాలని, జనాభా ప్రాతిపదికన నిధులు, నియామకాల్లో వాటా సాధించుకోవాలని బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బీఎస్.రాములు అన్నారు. మండల కేంద్రానికి చెందిన కటుకం మహేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా.. ఆదివారం బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. బీసీల అభ్యున్నతికి దశాబ్దాలుగా పాటుపడుతున్నా.. అనైక్యతతో హక్కుల సాధనలో విఫలమవుతున్నారని తెలిపారు. బీసీలు అన్ని రంగాల్లో హక్కులు సాధించుకునేందుకు ఉద్యమించాలని కోరారు. ఆయన వెంట బీసీ నాయకులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం


మాట్లాడుతున్న రమేశ్

ధర్మపురి: రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మండల అధికార ప్రతినిధి జాజాల రమేశ్ అన్నారు. నేరెల్ల గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కాసారపు బాలాగౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నాయకులు శేర్ల రాజేశం, పరశురాం, రెడ్డవేని సత్యం తదితరులున్నారు.

మహాగర్జన సదస్సుకు మంద కృష్ణమాదిగ రాక

రాయికల్: దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి వచ్చేనెల ఒకటిన రాయికల్‌లో నిర్వమించే వికలాంగుల మహాగర్జన సన్నాహక సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ హాజరవుతున్నట్లు జిల్లా అధ్యక్షుడు దూమాల గంగారాం తెలిపారు. పట్టణంలో ఆదివారం దివ్యాంగులతో సమావేశమయ్యారు. మహాగర్జన సభకు దివ్యాంగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమితి జిల్లా ఉపాధ్యక్షుడు కిషన్, కార్యదర్శి సాయిలు, నాయకులు బాలరాజ్, దివ్యాంగుల మండల అధ్యక్షులు సామల్ల ప్రసాద్, ఉపాధ్యక్షుడు గంగాధర్, ప్రధాన కార్యదర్శి చెంగల్ మహేశ్, నాయకులు పాల్గొన్నారు.

మారమ్మ తల్లికి పూజలు



ఇబ్రహీంపట్నం: వేములకుర్తి గ్రామంలో ఆదివారం గ్రామాభివృద్ధి కమిటీ, 16 కుల సంఘాల ఆధ్వర్యంలో మారమ్మ తల్లి, గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి బోనం సమర్పించారు. పంటలు బాగా పండాలని దేవుళ్లను పూజించినట్లు తెలిపారు. వీడీసీ అధ్యక్షుడు గుమ్మల గంగన్న, ఉపాధ్యక్షుడు దుంపేట మహేశ్, కోశాధికారి పుప్పాల అశోక్, వేణు, సురేందర్, శ్రీనివాస్, మల్లయ్య, సురేశ్ పాల్గొన్నారు.



కథలాపూర్: రాజారాంతండా గ్రామంలో గత ప్రభుత్వం హయాంలో ఆరుగురికి డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించి మధ్యలో వదిలేయడంతో లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు. 6 ఇళ్ల పనులు ప్రారంభించగా... ఇందులో 2 ఇళ్లు గోడల నిర్మాణం వరకు పూర్తయ్యాయి. మిగతా 4 పిల్లర్ల దశలోనే ఉన్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి పూర్తి చేయించాలని లబ్ధిదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

సంఘాలు-కార్యవర్గాలు

యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా శేఖర్



సారంగాపూర్: అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా సారంగాపూర్ గ్రామానికి చెందిన చేకుట శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా దానవేని స్వామి, కుడుకల శంకర్, అధికార ప్రతినిధిగా కారు వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా మానుక తిరుపతిని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పాలమూరి మల్లేశ్, ఉపాధ్యక్షుడిగా బండ మల్లేశ్, అధికార ప్రతినిధిగా బైరి మల్లేశ్ ఎన్నికయ్యారు.

పద్మశాలీ మండల అధ్యక్షుడిగా అశోక్


నూతన కార్యవర్గ సభ్యులు

రాయికల్: పద్మశాలీ మండల అధ్యక్షుడిగా రాయికల్‌కు చెందిన గాజెంగి అశోక్, ఉపాధ్యక్షుడిగా భోగ రాజశేఖర్(ఇటిక్యాల), ప్రధాన కార్యదర్శిగా పారిపెల్లి నారాయణ(కుమ్మరిపెల్లి), కోశాధికారిగా ఎనుగందుల గణేశ్(మైతాపూర్), ప్రచార కార్యదర్శిగా శ్రీపతి లక్ష్మీనారాయణ(రాయికల్) ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జక్కుల శేఖర్, జిల్లా కోశాధికారి తుమ్మ రాజేశం, రాయికల్ పద్మశాలీ పట్టణ సంఘం అధ్యక్షుడు భోగ రాజేశం యువజన సంఘం అధ్యక్షుడు సామల్ల సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతో ముందుకు సాగాలి

సారంగాపూర్: సమస్యల పరిష్కారానికి ఐక్యతతో ముందుకు సాగాలని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి పుల్లి మల్లేశం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పంచాయతీ సిబ్బందితో జరిగిన సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సారంగాపూర్ మండల అధ్యక్షుడిగా ఎవుసం కొండయ్య, ఉపాధ్యక్షుడిగా ఉప్పులపు పోషానీ, ప్రధాన కార్యదర్శిగా గోవర్ధన్ శ్రీకాంత్, బీర్‌పూర్ మండల అధ్యక్షుడిగా బేతి లచ్చన్న, ఉపాధ్యక్షుడిగా పూడూరు గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా గుండా గంగాధర్ ఎన్నికయ్యారు.

సమాచారం..

నేడు హుండీ లెక్కింపు

సారంగాపూర్: దుబ్బ రాజన్న ఆలయ హుండీ లెక్కింపు సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో అనూష, వ్యవస్థాపక ధర్మకర్త పొరండ్ల శంకరయ్య తెలిపారు. ఉదయం 11 గంటలకు ఆలయ ఆవరణలో ఈ కార్యక్రమం ఉంటుందని, భక్తులు, రెన్నోవేషన్ కమిటీ సభ్యులు, ఔత్సాహికులు పాల్గొనాలని కోరారు.

నేడు విద్యుత్ అంతరాయం

మల్యాల: మద్దుట్ల, రాంపూర్ సబ్ స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించనున్న నేపథ్యంలో సోమవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ నిలిపేయనున్నట్లు విద్యుత్ ఏఈ అకునూరి శ్రీనివాస్ తెలిపారు. మద్దుట్ల, రాంపూర్, గొర్రెగుండం, రామన్నపేట, వడ్డెరకాలనీ, ఒబులాపూర్ గ్రామాల్లో ఉండదన్నారు.

నేడు వైద్యశిబిరం

కోరుట్లటౌన్: కోరుట్ల ప్రెస్ క్లబ్, ఐఎంఏ సంయుక్తంగా పట్టణంలోని కల్లూర్ రోడ్ జీజీ ఫంక్షన్ హాలులో సోమవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. రోగులకు వైద్య సేవలు, సలహాలు వైద్యులందిస్తారన్నారు.

ఘనంగా గ్రామోత్సవం


సత్యసాయి సేవాసమితి సభ్యులు

వెల్గటూర్: మండల కేంద్రంలో సత్యసాయి జయంతి పురస్కరించుకొని శ్రీసత్యసాయి సేవాసమితి జగిత్యాల ఆధ్వర్యంలో గ్రామోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీచైతన్య స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా పల్లకి సేవతో నగర సంకీర్తన, భజన, సత్సంగం, స్వామివారి లీలపై సందేశాలిచ్చారు. ముగ్గులు, ఆటల పోటీల్లో పాల్గొన్న మహిళలు, యువకులకు బహుమతులిచ్చారు. లక్ష్మినారాయణ, రాజశేఖర్, ఆనంద్, రాజేందర్, నారాయణసింగ్, ప్రభ, జయశ్రీ, శ్రీలత, అర్చన, సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడికి సన్మానం


వెంకటేశ్వర్‌రావును సన్మానిస్తున్న నాయకులు

కథలాపూర్: తాండ్ర్యాల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్‌రావు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకం కాగా.. ఆదివారం నాయకులు సన్మానించారు. గంభీర్‌పూర్, తాండ్ర్యాల, బొమ్మెన గ్రామాల్లో శాలువాలతో సత్కరించారు. మండలాధ్యక్షుడు మల్యాల మారుతి, నాయకులు బద్రి సత్యం, ఆనంద్‌రెడ్డి, ప్రతాప్, సునీల్, రమేశ్, రాజేశం, బాపురెడ్డి పాల్గొన్నారు.

ఆత్మీయ సన్మానం



కోరుట్లటౌన్: పట్టణంలోని భారతీయ సంఘం ఆధ్వర్యంలో ఖోఖో జాతీయ క్రీడాకారుడు నవీన్, వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమితులైన ఆకుల మల్లికార్జున్‌కు ఆత్మీయ సన్మానం ఆదివారం నిర్వహించారు. కోరుట్లకు చెందిన నవీన్, మల్లికార్జున్ వారివారి రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. సంకు అంబరీష్, విరాజ్, సత్యనారాయణ, ఆనంద్, గోపాల్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

మెట్‌పల్లి: ఒంటరితనం భరించలేక ఆత్మహత్యకు యత్నించిన దుండు అరుణ్(27) చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం అబ్బాపూర్‌కు చెందిన అరుణ్ ఉపాధి నిమిత్తం కొంతకాలం క్రితం పట్టణానికి వలస వచ్చాడు. వివాహం కాకపోవడంతో ఒంటరితనం భరించలేక ఈనెల 22న పురుగుల మందు తాగాడు. చికిత్స నిమిత్తం జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రయత్నించినా ఫలితం లేదు. చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై వివరించారు.